ఆమూరి సత్యవతీదేవి

కథలు

# మనోనేత్రం

# మనోనేత్రం



## ఆమోరి సత్యవతీదేవి

కథలు

# మనోనేత్రం

(కథలు)

**ఆదూరి సత్యవతీ దేవి**

సంపుటీకరణ
© ఆదూరి వెంకట సీతారామమూర్తి
50-52-2, సీతమ్మధార,
విశాఖపట్నం - 530 013

ఫోన్ : 0891-2536741, మొబైల్ : 9441940653
e-mail : vsmurtyaduri@yahoo.com
e-Book : www.kinige.com
Digital Editon : December 2014

Price : ₹ 50/-

# కథాక్రమం


| | |
|---|---|
| తిరిగి వచ్చిన కరుణ | 5 |
| మనోనేత్రం | 14 |
| చందమామ రావె... జాబిల్లిరావె... | 26 |
| ఆశల జీవితం | 41 |
| వరదొచ్చి వెళ్లింది | 47 |

# తిరిగి వచ్చిన కరుణ

**చి**రుజల్లు ఆగింది. ఆకాశం మీది మబ్బులు తేలికై మనసులాగే దూరతీరాలకు పరుగులు తీస్తున్నాయి. మబ్బువిడి ఆకాశం తెల్లనై కాంతి భూమ్మీద పరుచుకుంటోంది. పడమటి ఆకాశం మీది రంగు తెరతీసినట్టు స్పష్టపడింది. లేత ఎండ కూడా కాస్తకాస్త పరుచుకుంటోంది ప్రకృతిపైన.

ఆకులు మీద నిలచిన నీటిబిందువులు కలిసి, చివరి భాగంలోంచి జారి... బొట్లబొట్లుగా... బంగారు లేత సూర్యకాంతికి విశ్లేషించి ముత్యాల్లా జారి పడుతున్నాయి. తడిసిన మొక్కలు జీవం పోసుకుని చిరుగాలికి అందంగా తలలూపుతున్నాయి.

జామచెట్టుమీద వాలందో చిలుక. ఎర్రని ముక్కూ ముదురాకు పచ్చలో రెక్కలూ, సన్నని చిన్న కాళ్ళూ, తలమీద మెడవరకూ ఎరుపూ. ఒక్క అరుపు అరిచి రెక్కలల్లార్చి తోటంటా కలియజూచి ఎగిరిపోయింది. ఈ సువిశాల ప్రపంచంలో ఆచిన్ని ప్రాణి మసిలే స్వేచ్ఛా ప్రపంచంలో ఆ చెట్టు ఒక మజిలీ. చెట్టు మన సంస్కృతికి చిహ్నం.

సన్నజాజి తీగ అల్లుకున్న రూఫ్ క్రింద కేన్‌ఛెయిర్‌లో కూర్చుని ప్రకృతి నవలోకిస్తున్న దయానిధిలో ఎన్నో ఆలోచనలు.

లేచి, గ్రీన్‌బెల్ట్ మీదుగా నడిచి, వరుసగా ప్రతి మొక్కనూ ప్రత్యేకంగా చూస్తూ ఫ్లవర్‌బెడ్ దగ్గరకు వెళ్ళాడు. గడ్డి గులాబీ మడినంతా పరుచుకొని కుంకుమ ఆరబోసినట్టుంది. ఒక్క క్షణమా వంక చూసి గులాబీ మొక్కలవైపు వెళ్ళాడు. ఆ కాసింత జాగాలోనూ గులాబీలు.. ఎన్నో రంగుల్లో సొగసులీనుతూ సౌందర్యానికి ప్రతీకలుగా వున్నాయి. కాంపౌండ్ నానుకుని

ఠీవిగా నిల్చున్న బోగన్‌విల్లా మంచిమనసులోని ధైర్యంలా వుంది. మానవత్వపు పరిమళము లేని అందగత్తెలానూ వుంది.

పెరటివైపు చెన్నంగీ గున్నమామిడీ గెలవేసిన అరటీ.. దయానిధి అక్కడ ఆగిపోయాడు. పెరటివైపు గుమ్మానికి కాస్త ఎడంగా బెడ్‌రూం కిటికీలోంచి కన్పించేలా వుండే ఆ దానిమ్మ చెట్టుమీద చలాకీగా, అమాయకంగా సున్నితంగా బలమైన చిన్న కాళ్ళతో నిశితమైన చూపులూ పొడవైన జూలులాంటి తోకా, ఆ కొమ్మమీంచి యీ కొమ్మ మీదికీ ఆ పిందె నుండి యీ పిందెకూ ఎగురుతూ... ఉడుత.

ఒక్కమారు గుండెనెవరో పిండినట్లయింది దయానిధికి.

పడమటి ఆకాశంలో కాంతి సన్నగిల్లింది. అన్ని రంగులూ మారి తెలుపులో మిళితమై చివరికి అది కూడా చీకట్లోనే..

డాబా ఎక్కి ఆకాశం వంక చూశాడు. ఎక్కడో చాలా ఎత్తుగా స్వేచ్ఛగా రెక్కలు జాపి ఎగురుతున్నాయి పక్షులు.

వీటిలాగే సుమిత్ర స్వేచ్ఛాజీవి. ఆమె భావాలు, ఆశయాలు ఎంత వున్నతాలో ఆమె పట్టుదలా, మూర్ఖత్వం కూడ అంతే ప్రమాదాలు.

మనిషి మనిషిగా జీవించేందుకు స్వేచ్ఛ; తినడానికీ, కట్టుకోడానికీ, జీవిత భాగస్వామిని ఎన్నుకోడానికి స్వేచ్ఛ...మనసుని ఆనంద డోలికలూగించడానికి స్వేచ్ఛ. అంతే! అంతవరకే! ఎదుటి మనుసుని బాధించడానికీ, ప్రాణాల్ని తీసి నిర్జీవంలో సౌందర్యాన్ని వెతకడానికీ, చైతన్యాన్ని హత్య చేయడానికీ, అందమైన రంగుల్నీ స్వచ్ఛమైన తెల్లదనాన్నీ భయంకరమైన నలుపు చేయడానికీ స్వేచ్ఛ ఉండదు. ఆ విశృంఖలత్వానికీ నిరంకుశానికీ స్వేచ్ఛ ముసుగు కాకూడదు.

రెండునెలల క్రితం చివరిసారిగా చూసిన సుమిత్ర కళ్ళలో కోపం తప్ప సౌందర్య జిజ్ఞాస కన్పించలేదు.

జేబులోంచి కవరు తీసి విప్పాడు దయానిధి. అందులో అక్షరాలు మసకమసగ్గా కన్పించాయి. అప్పటికే పగటి వెలుగు పూర్తిగా కనుమరుగైంది.

ఆరోజు బుద్ధపౌర్ణమి. పని త్వరగా తెముల్చుకుని ఆఫీసు నుంచి వచ్చాడు. తెల్లారితే తన పుట్టినరోజని సుమిత్రతో చెప్పాలి. పెళ్ళయిన మర్నాట్నించీ అడుగుతోంది. తను చెబితేనా? పుట్టిన్రోజుకి పండుగ చేసుకునే ఆచారం ఎట్లా వచ్చిందోగాని నిర్భంధమైన వేడుక అయిపోయిందది కొన్ని కుటుంబాల్లో. తలంటు, కొత్తబట్టలూ, పిండివంటలూ, వినోద కార్యక్రమాలూ. అంతే, యాంత్రికంగా యింతే. కొద్ది, గొప్ప అదే భేదం. అందంగా తయారై గ్రిల్డ్ వరండాలో కూర్చొని సన్నజాజిమాల కట్టుకుంటోంది సుమిత్ర. ఆమె కెదరుగా కుర్చీని లాక్కుని కూర్చుంటూ చెప్పాలనుకున్నాడు.

“రేపటి ఓ పసిపాపాయీ ఏమిటి మీ కోరికా” అంది సుమిత్ర తలెత్తిచూసి నవ్వుతూ. ఆ నవ్వులో అందముంది ఆ చూపులో సౌకుమార్యముంది.

ఆశ్చర్యపోయాడు దయానిది.

“నీ కెట్లా తెలుసూ?” అన్నాడు గొంతు తగ్గించి

“రహస్యాలు మీకేనా? మాకూవున్నాయ్. చెప్పం”. అంది, నవ్వులు పువ్వులైనాయి. పువ్వులు పరిమళాలు వెదజల్లాయి.

చిప్స్ తిని, టీ తాగాడు.

“ఏమిటీ రేపటి ప్రోగ్రాం?” అంది సుమిత్ర, అందమైన భంగిమలో రెండు చేతులలోనూ ముఖాన్నుంచి, కళ్ళలో కళ్ళు పెట్టి చూస్తూ.

“కృత్రిమత్వం లేకుండా ఆనందంగా ఉండడం” అన్నాడు. చిన్న బుచ్చుకుని లేచింది.

“అంటే రోజూ ఆనందంగా గడవటం లేదనా?”

“అని ఎవరన్నారూ?”

“లేక ఏమిటా మాటలు? మరీ బుద్ధుడిలా, గాంధీలా గడపటం నాకు చేతకాదు.”

మల్లెతోటలో మందుగుండు వాసనలా వాతావరణం కలుషితమైంది.

ఎక్కడో రైలు కూత.

ఉలిక్కిపడి వాచీవంక చూసుకున్నాడు దయానిధి. రేడియం వాచీలో ముళ్ళు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

మరొక్క గంట!

డాబా మెట్లు దిగి గదిలోకొచ్చి లైటు వేశాడు. వెలుగు గదంతా నిండి, తెరచుకున్న ద్వారాల గుండా కిటికీల గుండా బయటకు కూడ ఉబికింది.

డబ్బుతోనూ, బంగారంతోనూ, నింపలేని గదిని వెలుగుతో పూర్తిగా నింపగలం. మమతలతోనూ, మంచితనంతోనూ, సౌందర్యంతోనూ హృదయాన్ని నింపగలిగినట్లు. గదిలో చీకటీ, మనసులో కాఠిన్యం అజ్ఞానానికి నిదర్శనాలా?

ఫ్లాస్కులోని కాఫీ కప్పులో పోసుకుని తాగి సోఫాలో కూర్చున్నాడు దయానిధి. ఒక్కమారు గదంతా కొత్తగా పరికించి చూశాడు. నిలువెత్తు అద్దాల బీరువాలో సాహిత్యం-ఫిలాసఫీ, సైన్సు, నృత్యం, సంగీతం, లలితకళలు, వివిధ రంగాలలో తన అభిరుచి మేరకు పుస్తకాలు.

గోడలమేద చిత్రపటాలు ఠాగూర్, చలం, వీరేశలింగం, గురజాడ... ఇంకా మోడ్రన్ పెయింటింగ్స్, సూర్యోదయం, సూర్యాస్తమయాలలో సముద్రం మీంచి ఒడ్డుకు చేరిన జాలర్ల పడవలూ... వికసించిన పూవుపై వాలే తుమ్మెదా...

ఒకవైపు గోడకు బిగించిన అద్దాల ఆల్మైరాలో అజంతా, ఎల్లోరా, హంపి, మహాబలిపురంలోని కొన్ని శిల్పాలను పోలిన బొమ్మలు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌వి. రాధాకృష్ణుల దంతబ్బొమ్మ, వీనస్, గాంధీ తాత, శిలువవేసిన క్రీస్తూ, వీణ వాయిస్తూ శారదాదేవీ, నాట్యభంగిమలో నటరాజ్.

ఆ ఆల్మైరాలోనే ఒక మూలనున్న ఖాళీ జాగా దయానిధిని వెక్కిరించినట్లయింది.

చైతన్యాన్ని చంపేసి కళాగా ఆరాధించమంటే ఎలా?...

...ఎన్నడూలేంది ఆరోజు సుమిత్ర మీద పట్టరాని కోపం వచ్చింది. తనలో సౌందర్య తృష్ణని గేలిచేసి కత్తివాటుకెరచేసినట్లయింది.

"మీ పుట్టినరోజు కానుకగా కొన్నానివి" టేబిల్ మీద వున్నవాటిని చూసి షాక్ తిన్నాడు. రెండు ఉడతలు నిర్జీవంగా... గాజుకళ్ళతో... చైతన్యలేని తోకతో...

"సుమిత్రా... వాటినక్కడనించి తీసిపారెయ్" ఒక్క అరుపు అరిచి, రెండు చేతులతోనూ కళ్ళు మూసుకున్నాడు.

ఆ అరుపుకు బిక్క చచ్చిపోయింది సుమిత్ర. ఆ తర్వాత ఆ మాటకు పౌరుషమొచ్చి కళ్ళు ఎర్రబడ్డాయి.

"ఏం? ఎందుకనీ?"

"నాకు భయం. అసహ్యం" అంటూ ఆ గదిలోంచి వెళ్ళిపోయాడు.

"ఉడతల్ని చూసి భయమా? ఏం సౌందర్యదృష్టండీ మీది" ఆ మాటలో వ్యంగ్యం, అక్కసు.

చెవులు మూసేసుకున్నాడు దయానిధి.

భయం!

పులినీ, సింహాన్నీ, పామునీ, దెయ్యాన్నీ చూస్తేనేనా భయం? ఆ భయం ఒక చిన్ని ప్రాణికి జరిగిన అపకారం గురించి ఎందుకు కాకూడదు? ఆ మానవ ప్రయత్నం విజృంభించి నాగరికతతో చేయిగలిపి ఇంకెంత దూరం వెళ్తుందోనని ఎందుకు భయపడకూడదు?

ప్రళయం, భూకంపం, వక్రాలోచనా ఎప్పుడొస్తాయో వాటి పరిణామాల్ని ఊహిస్తే భయం కాదూ?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manonetram**

* * *